ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 364 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# యంగ్ ఇండియా నా బ్రాండ్

**మహాత్మా గాంధీ నాకు స్ఫూర్తి**
**అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు**
**పీవీ అందరికీ దార్శనికుడు**
**అధిక జనాభా ఉన్న దేశంలో ఒలంపిక్స్ లో ఒక బంగారు పతకం కూడా రాలేదు**
**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం):** యంగ్ ఇండియా తన బ్రాండ్ అని, మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఇది ప్రారంభించినట్లు రేవంత్ రెడ్డి అన్నారు.గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ఆయన మంత్రి శ్రీధర్ బాబు,డిజిపి జితేందర్,ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి,శాసనమండలి విప్ మహేందర్ రెడ్డి,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,హైదరాబాద్ పోలీస్ కమిషనర్,యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ చైర్మన్ తో కలిసి గురువారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..ఖాకీ డ్రెస్ వేసుకున్న హెూంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు ప్రతి పోలీసు పిల్లలు ఇండియా పోలీస్ స్కూల్లో చదువుకోవచ్చు అన్నారు.పోలీసు శాఖపై తనకు ప్రత్యేక అవగాహన ఉందన్నారు.మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ బిజిలీ,పానీ,సడక్ అనే నినాదంతో ముందుకు సాగినట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న ప్రముఖ యూనివర్సిటీలకు జవహర్ లాల్ నెహ్రూ బీజం వేశారన్నారు.పివి మన దేశ ప్రజలందరికీ దార్శనికుడు అని కొనియాడారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గిరిజనులు,ఆదివాసులు,ఇతర

..మిగతా 2లో



కంచ గచ్చిబౌలి భూములపై
# కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం):** నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారుల భేటీ ముగిసింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఇవాళ కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం,

..మిగతా 2లో

ప్రతిష్టాత్మకంగా
# సన్నబియ్యం పంపిణీ

**ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం

..మిగతా 2లో

# ఇండియా, సౌత్ ఏషియాలో మళ్లీ శ్రేష్ఠతకు ముద్ర!

**జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు స్కైట్రాక్స్ నుంచి**
**'ఉత్తమ ఎయిర్‌పోర్ట్ సిబ్బంది 2025' గౌరవం!**



**శంషాబాద్,ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం):** జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) ప్రతిష్ఠాత్మక స్కైట్రాక్స్ సర్వేలో మరోసారి అత్యున్నత గౌరవాన్ని సాధించింది. ఇండియా %డ% సౌత్ ఏషియా విభాగంలో 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ 2025' అవార్డు జిహెచ్ ఐఎఎల్ నాలుగవ సారిగా అందుకుంది. స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2025లో ఈ గుర్తింపు ప్రకటించబడింది.ఇది ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడంలో,అతిథి సేవల్లో,కార్యకలాపాల్లో సమర్థతకు జిహెచ్ ఐఎఎల్ కట్టుబాటును తెలియజేస్తోంది.ఈ అవార్డు ప్రతి కస్టమర్ టచ్‌పాయింట్ వద్ద స్టాఫ్ వ్యవహారం,స్నేహపూర్వకత,సమర్థతను జాగ్రత్తగా పరిశీలించే స్కైట్రాక్స్

..మిగతా 2లో

## దేశం నుంచి కాంగ్రెస్‌ను తరిమికొట్టడం ఖాయం

**బీజేపీ ఎంపీ, సీనియర్ నేత కే లక్ష్మణ్**



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, సీనియర్ నేత కే లక్ష్మణ్ స్పందించారు.నిజాం పాలనలో రజాకార్లను తరిమికొట్టినట్లు దేశం నుంచి కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని లక్ష్మణ్ చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం అసాధ్యమని, ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని అన్నారు. రేవంత్ రెడ్డిలో అసహనం, అభద్రత కనిపిస్తోందని, ఆ ఆందోళనతోనే రాహుల్ గాంధీ మెప్పుకోసం బీజేపీపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని అన్నారు.

# పరిధి దాటి వైద్యం చేసి మీపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోవద్దు




**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్,ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం):** ఆర్ఎంపీ లు ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి వైద్యం చేయవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ...అర్ఎంపిలు

..మిగతా 2లో



# బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

**శంషాబాద్,ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం):** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నాయి. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు.మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి

..మిగతా 2లో



## మణికొండ మున్సిపాలిటీలో గావ్ చలో బస్తీ చలో భారతీయ జనతా పార్టీ పిలుపు

గండిపేట,ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం):భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం మణికొండ మున్సిపాలిటీ లోని 13వ వార్డు,14 వార్డు,15వ వార్డు 16వ వార్డులలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ అంజన్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండ కళ నరేందర్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప,మాజీ ఎంపిటిసి ఎం రాఘవరెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏ అనిత దేవి,మాజీ కౌన్సిలర్ వందన నాగేష్,ఆప్షన్ నెంబర్ జై లక్ష్మి,సిహెచ్ ఇందిరా,పి సత్యనారాయణ,శంకర్ సింగ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జీ వినో ద్ వినోద్,ఏ రాములు ఆనంద్ రావు,బస్తీ దావకాన సిబ్బంది,యాదమ్మ,దీపిక, రంజిత సుశీల,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## పీజీ సెంటర్ గద్వాల సంపూర్ణ బంద్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం) కాంట్రాక్ట్ సహాయ ఆచార్యుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం హైయర్ ఎడ్యుకేషన్ లో వినతి పత్రం ఇచ్చి సామరస్య సమస్యల పరిష్కారం నివృత్తికై తలపెట్టిన కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులనందరిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. మహిళా అధ్యాపకులను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లడంతో ఇది మానవీయ చర్య కాదు అని ఖండిస్తూ 12 విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం బంద్ కు పిలిపించారు. అట్టి సందర్భంలో గద్వాలలోని పీజీ సెంటర్ లో ఒప్పంద అద్యాపకులు బంద్ పాటించారు. దీనికి మద్దతుగా పార్ట్ టైం అధ్యాపకులు ,నాన్ టీచింగ్ సిబ్బంది, అధ్యాపకులు కాంట్రాక్టు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ బంద్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 21 వల్ల కాంటాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు ఆగమ్యగోచరముగా ఉండటంవల్ల జీవోను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుము మేరకు పీజీ సెంటర్ గద్వాల యందు బంద్ పాటించడం జరిగిందన్నారు. గతంలో జూనియర్ కాలేజీ లెక్చరర్స్ ను, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ ను , పాలిటెక్నిక్ కాలేజీలలో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్ లను క్రమబద్ధీకరించినట్లే యూనివర్సిటీ కంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపినాథ్ రాథోడ్ , వంగూరి గణేష్ , పార్ట్ టైం లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాప్ , విద్యార్థులు మద్దతు ప్రకటించి ప్రశాంతంగా బందును పాటించారు.




## గార్డెనింగ్ పెంచటంలో అవగాహన సదస్సు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం) గద్వాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు గార్డెనింగ్ పెంచడం లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్ బి. సదాశివయ్య హాజరు అయ్యారు .ఈసందర్భంగా సదాశివయ్య అంతరించి పోతున్న మొక్క లను ఏవిధంగా కాపాడుకోవాలని విద్యార్థులకు పి పి టి ద్వార వివరించారు , తర్వాత ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ .మీనాక్షి తో కలసి కలశాల లో ఉన్న టు వంటి 3 ఎకరాల స్థలం ను పరిశీలించి గార్డెనిన్ పెంచటానికి కావలసిన సలహాలు సూచనలు చేశారు మరియు విద్యార్థులయెక్క జన్మదినలకు మొక్క ను నాటడం అలవాటుగా చేసుకోవాలి అని సూచించారు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ , ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేట్ జగన్ మోహన్ , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .



## ఓపెన్ నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పరికి చెరువు నుండి ఆల్విన్ కాలనీ ఫేస్ 2 మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ఓపెన్ నాలా, వరద నీటి కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కూకట్ పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈ ఈ) డి.గోవర్ధన్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. వేసవి కాలంలోనే పనులు పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్







మొదటి పేజీ తరువాయి...

అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఆమె రోటి,మఖాన్ అనే విధానంతో ముందుకు సాగారని తెలిపారు.మీ బ్రాండ్ ఏంటని అడుగుతున్నారు..ముఖ్యమంత్రి అయ్యి 16 నెలలు అయిందని,విశ్లేషకులు,విలేకరులు మీ బ్రాండ్ ఏంటని అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తాను ఏ విజన్ కోసం పనిచేస్తున్నానో వారు అర్థం చేసుకునే స్థితిలో లేరని సీఎం చురకలు అంటించారు.ఎంతోమంది వస్తుంటారు.పోతుంటారు కొందరు మాత్రమే విజన్ క్రియేట్ చేస్తారని తెలియజేశారు.ఐటీ కంపెనీలను చూస్తే చంద్రబాబు గుర్తొస్తారన్నారు.రైతులు,ఉచిత విద్యుత్ ను చూస్తే దివంగత ముఖ్యమంత్రి వై ఎ స్సార్ గుర్తొస్తారని తెలిపారు.తాను విశ్లేషణకులందరికీ చెబుతున్నానని,నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు.అత్యధిక జనాభా ఉన్న మన దేశం నుంచి ఎంతోమంది ఒలంపిక్స్ క్రీడల్లో పాల్గొన్నా కనీసం ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం బాధాకరమన్నారు.ప్రతి ఏటా ఎంతోమంది ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టాలు తీసుకుంటున్నావారిలో ఏమాత్రం నాణ్యత లేదని వాపోయారు.యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో ప్రారంభించుకున్నామన్నారు.దానికి



మహీంద్రా కంపెనీ చైర్మన్ ఆనంద్ మహేంద్ర ను చైర్మన్ గా నియమించుకున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు పలువురిని అందులో డైరెక్టర్లుగా నియమించినట్లు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ స్కూళ్లను ఎంతో అధునాతన వసతులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఒక్కో స్కూల్ కు 200 కోట్లు బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదుల్లోనే ఉందన్నారు.అనంతరం సీఎం అతిథిలతో కలిసి స్పోర్ట్స్ డ్రెస్, వాటర్ బాటిల్స్ ఇతర వస్తువులు ఉన్న మ్యాజిక్ బాక్సులను విద్యార్థులకు అందజేశారు.అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించినట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.పోలీసులు శాంతిభద్రతల కోసం ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు.మనం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చే వరకు కూడా వారు మన కోసం ఎంతో కష్టపడుతున్నట్లు తెలిపారు.జాతీయ ప్రమాణాలతో ప్రైవేటు విదకు పోటీగా యంగ్ ఇండియా స్కూల్లో విద్యను అందిస్తామన్నారు.ఆర్మీ స్కూల్,హెచ్పిఎస్ స్కూల్ మాదిరిగా దీనిని తీర్చిదిద్దుతామన్నారు.డిజిపి జితేందర్ మాట్లాడుతూ..అతి తక్కువ కాలంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు.పోలీసుల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ సిపి,యంగ్ ఇండియా స్కూలు చైర్మన్,సివి ఆనంద్ మాట్లాడుతూ..పోలీసుల పిల్లలు స్కూలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండలి చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ కాల యాదయ్య కంభం అనిల్ కుమార్,పలువురు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

తీసుకున్నారు.అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు కోరారు మాజీ ఎమ్మెల్యే. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు.ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులుఅరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. ఈరోజు సాయంత్రం షకీల్‌ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు-వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్ధిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్ధిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక

మొదటి పేజీ తరువాయి...

భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీజీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.



## ర్యాలంపాడు రిజర్వాయర్ పరిశీలించిన నిపుణల కమిటి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం)గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను గురువారం పూణే లోని సెంటర్ వాటర్ పవర్ రిసెర్స్ స్టేషన్ కు చెందిన ఐదు మంది సైంటిస్టులు సందర్శించారు. పూణె కమిటి బృంధానికి చెందిన సైంటిస్ట్ సంజీవ్ భరేల్, సునీల్ పిళ్లై, నర్సయ్య, మందిరా ముస్కుదా, తనుశ్రీసమంత ఇరిగేషన్ అధికారులతో పరిశీలించారు. రిజర్వాయర్ మరమ్మతుల పై పూర్తినివేధికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. కాగ ఈ కమిటీ సభ్యులు దేశంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులు, వరదల నియంత్రణ, హైడ్రాలిక్ నిర్మాణాలు, నౌకాశ్రయాలు, వంతెనల నిర్మాణాలు, భౌతికశాస్త్రం, గణిత నమూనాల అధ్యయనాలలో సేవలు అందించే వారు కావడంతో వారి సూచనలను తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. ఈ నిపుణుల కమిటీ గతంలో ఇచ్చిన నివేదికకు ఓకే చెబితే వెంటనే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. నిపుణులు ఆ నివేదికలో మార్పులు, చేర్పులతో సూచనలు చేస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. వారి వెంటా నెట్టెంపాడు ఈ.ఈ రహిముద్దీన్, ఆయకట్టు రైతులు తదితరులు ఉన్నారు.

## పరిధి దాటి వైద్యం చేసి మీపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోవద్దు

మొదటి పేజీ తరువాయి...

ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి వైద్యం చేయవద్దని కోరారు.గ్రామాల్లో అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో వైద్యం చేస్తున్న ఆర్ంపిలపై గ్రామాల్లో మంచి నమ్మకం ఉ ందని,ఆ నమ్మకాన్ని పరిధి దాటి వైద్యం చేసి పోగొట్టుకోవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రోగిని ప్రభుత్వ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని కోరారు.కానీ డబ్బులకు ఆశపడి రిస్క్ తో కూడిన వైద్యం మాత్రం అందించవద్దని తెలిపారు.గతంలో జరిగిన ఉదంతాలు పునరావృతం కాకుండా జాగ్రత పడాలని కోరారు. అతి త్వరలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వైద్యులతో ధన్వంతరి గ్రామీణ వైద్యుల బృందంతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ధన్వంతరి గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరారు అలాగే ప్రభుత్వ అధికారులు, డిఏంహెచ్ఓ ల యొక్క ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు,గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా, సౌత్ ఏషియాలో మళ్లీ శ్రేష్ఠతకు ముద్ర!

మొదటి పేజీ తరువాయి...

ఆడిట్ల ఆధారంగా ఇవ్వబడింది.ప్రయాణికుల కోసం వేచిచూడే సమయాన్ని తగ్గించే డిజిటల్ పరిష్కారాలు, విశ్రాంతికి అనువైన లౌంజ్‌లు,విభిన్నమైన షాపింగ్,భోజన సదుపాయాలు,ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రయాణికుల కోసం శిక్షణ పొందిన సిబ్బందితో జిహెచ్ ఐఎల్ తీసుకొచ్చిన ఎన్నో వినూత్న మార్గాలు ఈ గౌరవానికి కారణం. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పనిక్కర్ మాట్లా డుతూ..."ఇండియా,సౌత్ ఏషియా విభాగంలో నాలుగో సారి 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్' అవార్డు అందుకోవడం గర్వకారణం. ఇది మా సిబ్బంది,భాగస్వాముల అంకిత భావం, ప్రొఫెషనలిజం,ఆతిథ్యానికి ప్రతీక.ప్రతి ఒక్కరూ నిష్టతో పనిచేస్తూ,ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.మేము వారి అవసరా లను ముందుగానే అంచనా వేసి,వ్యక్తిగత శ్రద్ధతో గుర్తుండిపోయే అనుభవాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉ న్నాం.ప్రయాణికుల సౌకర్యాన్ని ధ్యేయంగా పెట్టుకుని,మా సేవా సంకల్పం కొనసాగుతుంది."1989 నుండి గ్లోబల్ విమానయాన ప్రమాణంగా నిలిచిన స్కైట్రాక్స్,విమానాశ్ర యాల్లోని టెర్మినల్ సౌకర్యాలు,పరిశుభ్రత,సిబ్బంది సేవల నాణ్యత,భద్రతా ప్రమాణాలు వంటి అంశాలపై సమగ్రంగా మూల్యాంకనం చేస్తుంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఈ గౌరవం,ప్రయాణికులకు ఉ త్తమమైన సేవలు అందించే గ్లోబల్ నేతగా ఉన్న స్థానాన్ని మరింత బలపరిచింది.

## ఈ నెల 13న రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల


# 2000-2001 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాంత టీచర్ కు ఆహ్వానం అందజేస్తున్న విద్యార్థులు

















బుద్వేల్, ఏప్రిల్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరు కలసి ఈ నెల 13న బుద్వేల్ లోని ఎస్ఎస్ఆర్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నారు. అం దుకోసం తమ కు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయినీ, ఉ పాధ్యాయులను కలసి ఆహ్వానం పలుకుతున్నారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి చదివే సమయంలో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులందరి దగ్గరకు వెళ్లి వారిని సన్మానించి ఆత్మీయ సమ్మేళానికి రావాలని కోరుతున్నారు. గురువారం బుద్వేల్ లో నివాసం ఉండే శాంత టీచర్, విద్యా వాలింటర్ గా పనిచేస్తూ పీ ఈ టీ టీచర్ గా ఉన్న భీమయ్య కు ఆహ్వానం అందజేశారు. ఆం తకు ముందు గాబ్రియేలమ్మ, వరలక్ష్మీ, సునేత్రీ , అంజలీ దేవి ఇలా 20 మంది వరకు టీచర్లకు అహ్వానం అం దజేసినట్లు పూర్వ విద్యారులు నరేశ్, దాసు, బాబు, నవీన్, వినోద్ లు తెలిపారు. కుటుంబాల తో కలసి అత్మీయ సమ్మేళనంలో పాల్గొంటున్నారన్నారు. 2001 వ సంవత్సరం లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుకున్న వారందరూ హాజరై విజయ వంతం చేయాలని కోరారు.



తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుల కు ఆహ్వానం పలుకుతు ....





సామాజిక పోరాటాల కోసం విరాళాల సేకరిస్తున్న సిఐ టి యు నాయకులు

## ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ మన దేశంలో ఉంది: వెంకటయ్య

రాజేంద్రనగర్, ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం)ప్రపంచంలో ఎక్కడ లేని కుల వ్యవస్థ మన దేశంలో ఉందని సిఐటియు రాజేంద్రనగర్ మండలం కమిటీ నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి వెంకటయ్య అన్నారు. సిఐటి యు ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలకు విరాళాలు అందజేసి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషి మనుషుల్లాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటి కి కొనసాగుతుందన్నారు. అవమానసం కులము మతము ప్రాంతము లింగ భేదము లాంటి సామాజిక రుగ్మతలను మనదేశంలో ప్రజలని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా ముళ్లకంచలు ఉన్నాయన్నారు. కార్మిక వర్గ ఐక్యతను విచ్చినం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలు కాపాడుకుంటున్నారు. కాబట్టి సిఐటియు దేశం మొత్తం ఈ సమాజంలో అన్ని రకాల దోపిడీ అని చేత వివక్షకు వ్యతిరేకంగా పోరాడి కేవలం జీతభత్యాలు కాకుండా సామాజిక అంశాల పైన సిఐటియు ముందుండి పోరాటం చేయాలన్నారు. ఏప్రిల్ ఆరవ తేదీ నుండి 14వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న. శ్రమ దోపిడి కులవ్యక్ష అంతంకై సామాజిక ఉద్యమనేదిని ప్రజలు కార్మికులు సహకరించి ఇవ్వాలని ఈ నిధి తో సామాజిక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసింహ గౌడ్, బాబురావు యాదవ్, శాంతమ్మ, రమేష్, సుంకయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఘూవ్ చలో ఘర్ చలో

కొత్తకోట, ఏప్రిల్ 10(ప్రధాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపులో భాగంగా గురువారం కొత్తకోట మండలంలోని నిర్వీణ్ గ్రామంలో ఘూవ్ చలో ఘర్ చలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్గని నరసింహులు పాల్గొన్నారు. నిర్వీణ్ గ్రామంలోని ప్రజలతో జెమిలీ ఎన్నికల వలన కలిగే లాభాలను, వక్ఫ్ బోర్డు తీర్మానంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, ఏప్రిల్ 14న జరగబోయే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కార్యక్రమాల విధివిధానాలను, భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి గారి శతజయంతి కార్యక్రమాలను నిర్వహించుకునే విధానాలను, రైతాంగ సమస్యల మీద తీసుకోవలసినటువంటి కార్యక్రమాలను, స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తల సన్నద్ధత గురించి, అదే విధంగా సంస్థాగత ఎన్నికను నిర్వహించి బూత్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వీణ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించుకొని కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నిర్విన్ గ్రామ నూతన బూత్ అధ్యక్షునిగా నరేందర్ గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోటీశ్వర్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్, రాసమోని సాయిరాం, భూత్పూర్ రవీందర్ నాయుడు, హరీష్ మరియు బూత్ కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చలో వరంగల్ సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రావాలి

### మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్

కొత్తకోట, ఏప్రిల్ 10 ( ప్రభాత ఉదయం) తెలంగాణ ఉద్యమ పార్టీ ఈనెల 27వ తేదీన వరంగల్ లో పార్టీ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం చేయటానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని కొత్తకోట మండల మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న సాగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్,మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లు వడ్డే శ్రీనివాసులు, గుంత మల్లేష్, వాకిటి బాలరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అల్లా భాష, మాజీ మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, నాయకులు యుగంధర్ రెడ్డి, కావలి జగతి, సంపత్ కుమార్ రెడ్డి, రాజు నక్క నరసింహులు, గోవర్ధన్, నాగరాజు సాయిలు, కృపాకర్ రెడ్డి, రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

### కిలో ఎండు గంజాయి స్వాధీనం



స్వాదీనం చేసుకున్న ఎండు గంజాయి



షేక్ జాకీర్

బుద్వేల్, ఏప్రిల్10(ప్రభాత ఉ దయం): హసన్ నగర్ స్మశానవాటికలో ఎండు గంజాయి ని విక్రయిస్తున్న షేక్ జాకేర్(42) అనే వ్యక్తిని అత్తాపూర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి..... పహడీషరీఫ్, షాహీన్ నగర్, రాజీవ్గంధీ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ జాకేర్ ఈ నెల 6వ తేదీన కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి మహారాష్ట్ర అమరావతి ప్రాంతానికి వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఒక కిలో డ్రై గంజాయిని రూ. 20వేలు చెల్లించి కొనుగోలు చేశాడు. దానికి పాలిథిన్ కవర్ లో ప్యాకింగ్ చేసి 7వ తేదీ రాత్రి తిరిగి హైదరాబాద్ వచ్చాడు. 8వ తేదీన హసన్ నగర్ స్మశానవాటిక లో ఎండు గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో ఉంచి విక్రయిస్తుండగా అత్తాపూర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. అతన్ని గురువారం రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు.




మహాత్మా జ్యోతిరావు పూలే

## నేడు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి

బుద్వేల్, ఏప్రిల్10(ప్రభాత ఉదయం) : ఈ నెల 11న ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఆవరణలో జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను నిర్వహించడానికి పూలే జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ హాజరు కానున్నారు. అందు కోసం ఉత్సవాల కమిటీ అధ్యక్షులు బండారి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. మహారాష్ట్ర లోని పుణే లో 1827 ఏప్రిల్ 11న పూలే జన్మించారని గుర్తు చేశారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణకు పూలే ఎంతగానో కృషి చేశారని బండారి శం కర్ తెలిపారు. అణగారిని కులాల ప్రజలకు సమాన హక్కులను పొందుకోవడానికి స్వాతం త్రానికి పూర్వమే ఆయన పోరాడిన వ్యక్తి అని గుర్తు చేశారు. అందుకోసం సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారన్నారు. పూలే జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్ర వర్ణాల ప్రజలు కలసి రావాలన్నారు.

### విద్యుత్ ఐఎన్ టియు సి 327 యూనియన్ రాష్ట్ర

## అడిషనల్ జనరల్ సెక్రటరీగా మార్లబీడు ఆంజనేయులు



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం) విద్యుత్ ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర సర్వ సభ్య సమావేశం బుధవారం రాత్రి గద్వాల్ లోని ఎస్వీఎస్ కన్వెన్షనల్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో రీజియన్ , డివిజన్ కమిటీ నియామకంతో పాటు ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ గా కే.ఆంజనేయులు ను ఎన్నుకున్నారు . తన పైన ఇంత నమ్మకం ఉ ంచి బాధ్యత అప్పజెప్పినందుకు ఐఎన్ టియుసి 327 రాష్ట్ర కార్యవర్గానికి , గద్వాల్ , అలంపూర్ డివిజన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టియుసి 327 రాష్ట్ర కార్యవర్గం తో పాటు గద్వాల రీజియన్ మరియు డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

ఖైరతాబాద్, ఏప్రిల్ 10(ప్రభాత ఉ దయం) హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి మంచినీటి సప్లై పథకంలో భాగంగా హైదర్ నగర్ నుంచి ఆల్వాల్ వరకు ఉ న్న 1200 ఎంఎం డయా ఎంఎస్ గ్రావిటీ మెయిన్ పైపులైనుకు షాపూర్ నగర్ వద్ద మరమ్మతు పనులు చేపడుతున్నారు. అందుకోసం ఈనెల (12వ తేదీన) శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఈ పనులు జరుగుతాయి. కావున ఈ 15 గంటల పాటు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-12 పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది.

**అంతరాయం ఏర్పడు ప్రాంతాలు:**

ఓ అండ్ ఎం డివిజన్-12 (షాపూర్ నగర్): షాపూర్నగర్, సంజయ్ గాంధీ నగర్, కలావతి నగర్, హెచ్ఎంటి సొసైటీ, హెచ్ఏఎల్ కాలనీ, టిఎస్ఐఐసి కాలనీ, రోడమేస్త్రి నగర్, శ్రీనివాస్ నగర్, ఇందిరానగర్, గాజులరామారం, శ్రీ సాయి హిల్స్, దేవేందర్ నగర్, కైలాస్ హిల్స్, బాలాజీ లేఅవుట్, కైసర్ నగర్, గాజులరామారం గ్రామం ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నీటి సరఫరా అంతరాయం గల ప్రాంతాల ప్రజలు గమనించాలని అధికారులు కోరారు.

## లాల్ పహాడ్ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా పాత్రికేయులు గద్దె యాదగిరి 50జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేస్తున్న పాత్రికేయులు గద్దె యాదగిరి



బుద్వేల్, ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం): మంచికి మారుపేరుగా నిలిచిన పాత్రికేయులు గద్దె యాదగిరి 50వ జన్మదిన వేడుకలు గురువారం కొందుర్గు మండలం లాల్ పహాడ్ లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు . ఆత్మీయ స్నేహితుల ఆధ్వర్యంలో ఈ జన్మ దిన వేడుకలు జరిగాయి. గద్దె యాదగిరి చేత కేక్ కట్ చేయించి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి, ఎం బాలసుబ్రమణ్యం, ఎం. ప్రేమ్ రాజ్, బుడిగెల బాబురావు, వర్కాల చందు, కె మహేష్, యు శ్రీకాంత్ లు మాట్లాడుతూ, గద్దె యాదగిరి మనసున్న మహారాజు అని కొనియాడారు. 50 సంవత్సరాల పాటు దేవుడు గద్దె యాదగిరి ని దేవుడు చల్లంగా కాపాడరని 100 సంవత్సరాల వరకు దేవుడు ఆయనకు ఆయుష్షను, ఆరోగ్యాన్ని , సుఖసంతోషాలను ఇచ్చి ఆశీర్వదించాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా గద్దె యాదగిరి మాట్లాడుతూ , తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, సహచర పాత్రికేయులకు, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నానన్నారు.





## మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈడిఎం

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామంలోని మీసేవ కేంద్రాన్ని జిల్లా ఈ-మేనేజర్ శివ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీ సేవ కేంద్రాల పనితీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీసేవ కేంద్రాలలో సిటిజన్ చార్ట్ నోటిస్ బోర్డ్, సర్టిఫికేట్, రిజిష్టర్, టోల్‌ఫ్రీ కాల్ నంబర్స్ ను ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ప్రజల నుండి ఆరా తీవారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు సిటిజన్ చార్ట్ సర్టిఫికేట్స్ రిజిష్టర్ గురించి వినియోగదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యాలు కలిగించకుండా మీసేవలపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా నిర్ధేశించిన రుసుము మాత్రమే తీసుకోవాలని, అదనంగా తీసుకుంటే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీసేవ కేంద్రాల లక్ష్యం అని ఆయన తెలిపారు. ధరల పట్టిక కూడా క్షుణంగా కేంద్రాలలో ఉంచాలని సూచించారు.



## ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, (ప్రభాత ఉదయం)కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం ధరూర్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే ఏ దేశంలోనైనా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయని కానీ భారతదేశంలో భిన్నంగా ధరలను పెంచుతున్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగితే ప్రజల ఆదాయం దాని ద్వారా ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని అంతిమంగా వస్తు సేవలకు గిరాకీలు పడిపోయి వస్తు సేవలను ఎవరు కొనుగోలు చేయరని చివరకు ఆర్థిక మాంద్యం తాండవిస్తుందని ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల ఉపాధిని ఆదాయాన్ని పెంచాల్సిన ప్రభుత్వం ఇష్టా రీతిలో గ్యాస్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతే వృద్ధిరేటు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఖాతాలో వేసే గ్యాస్ సబ్సిడీని కూడా పూర్తిగా తగ్గించారని, ప్రజలు ఐక్యంగా ఉద్యమించకపోతే సబ్సిడీని రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల సిపిఎం నాయకులు దేవదాస్, మేకల నరసింహులు, మోష, రాముడు, ప్రవీణ్, నరసింహ వినయ్ ఆంజనేయులు తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్యోద్యమ ధ్రువ తార విమల రణ దివే

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం) దేశ స్వాతంత్ర్యోద్యమంలో వీరోచిత పోరాటం చేసిన ధ్రువ తార కామ్రేడ్ విమల రణదివే అని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధురాలు సీఐటీయూ మాజీ అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ విమల రణదివే 110 వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహారాష్ట్రలోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన విమల రణదివే చిన్నప్పటి నుండే అభ్యుదయ భావాలతో దేశ స్వాతంత్ర్యోద్యమం లో కీలక పాత్ర పోషించారని అన్నారు. సహాయ నిరాకరణ క్విట్ ఇండియా ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. జైళ్లలో మహిళలకు అందుతున్న సౌకర్యాలపై నిరాహార దీక్ష చేసి వారి హక్కులను కాపాడారని అన్నారు జైళ్ళలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పట్టికి , అధికార యంత్రాంగం క్షమాభిక్ష కోరుకోమని చెప్పిన వినని ధీర వనిత విమల అని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయురాలు కవయిత్రి రంగ స్థల నటిగా బహుముఖ ప్రతిభావంతురాలు ఐన కామ్రేడ్ విమల రణదివే వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ మార్పే ముఖ్యమని భావించి కార్మిక వర్గ దృక్పథం తో కార్మిక వర్గానికి అండగా రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, జ్యోతి, శ్వేత, నాగ వేణి, మహేశ్వరి, సునీత, హేమలత అనిత,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

### బీఆర్ఎస్ వరంగల్ సభ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




చలో వరంగల్ సభ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

షాద్ నగర్,ఏప్రిల్10(ప్రభాత ఉదయం):నాటి ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లా అంటేనే వసల జిల్లా అని పేరు ఉండేది. కానీ కెసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రాలు సాధించుకోవడంతో పాటు అన్ని జిల్లాలకు దీటుగా, అంతకుమించి పాలమూరు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో బీ ఆర్ఎస్ వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బహిరంగ సభ పోస్టులను ఆవిష్కరించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. జిల్లా రైతుల శ్రేయస్సు కోసం పాలమూరు జిల్లాలను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, మళ్లీ పాతకాలం రోజులు వస్తాయేమో అనే పాలమూరు ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల ప్రజలు భ్రమపడి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని, తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక ఓట్లు ఎందుకేసామని ప్రజలే బాధపడుతున్నారని వాపోయారు. ఇక్కడ చూసిన కరువు తండవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరేవరకు వివిధ రూపాల్లో ప్రభుత్వ పనితీరు నిడగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పలు ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ బీ ఆర్ఎస్ నాయకులపై, కార్తులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇతర కేసులకు ఎవరు భయపడవలసిన అవసరం లేదని అన్నారు. వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాది మంది కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజ్యలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్ మాజీ కౌన్సిలర్లు కానుగు ఆనంతయ్య, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, చింటూ, బచ్చలి నరసింహా, నాయకులు శ్రవణ్ పట్వారీ, పిల్లి శేఖర్, చెట్ల నరసింహా, సుధీర్, భిక్షపతి, నందిగామ శ్రీనివాస్, చిన్న యాదగిరి, నరసింహా, గుండు అశోక్, రమేష్, శబ్బీర్, రాములు, పులిజాల నవీన్, అద్నాన్, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గుప్తా, గుడ్డు యాదవ్, నవీన్ దుమ్మని, సంతోష్ నాయక్, సుశాంత్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్




కూకట్‌పల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. ఏఐసీసీ, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఐడిపిఎల్ చౌరస్తా లో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభినవ్ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నయకుడు గొల్లల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బొంగునూరు కిషోర్ రెడ్డి ముఖ్యయ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారని, మహాత్మా గాంధీ ఆలోచన విధానాలైన సత్యం అహింస సిద్ధాంతాలను తుంగల్లోకి తప్పుడు హామీలతో గద్దెనెక్కారని, దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి హింసను ప్రేరేపిస్తున్నారని మహాత్మా గాంధీ ని చంపిన హంతకుడు గాడ్సేను పూజించడంలోనే బిజెపి నాయకులు ఎంతటి హింసవాదులో అర్థమవుతుందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాలుగా బీజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలు దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని బిజెపి పార్టీకి కొనసాగించడం చేతకాక దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని పెంచి ఓట్లు దండుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని, బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ రాసిన ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగం స్ఫూర్తితో మహాత్ముడు బోధించిన సత్యం అహింస మార్గంలో నడిచి తిరిగి అధికారంలోకి వచ్చి భారతదేశంలో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తామని సమ సమాజాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు కె.పృధ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగు నీరు అందించేలా ఎమ్మెల్యే దృష్టి సారించాలి

### బీఆర్ఎస్ భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్



చెన్నూర్, ఏప్రిల్ 10. (ప్రభాత ఉదయం) : భీమారం మండల కేంద్ర లో గల గొల్ల వాగు ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యంతో నీటి మట్టం అట్టడుగుకు చేరిందని, గత 2నెలలు వృధాగా నీరు వదలడం వలన నేడు పంటలకు కష్ట కాలంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ అన్నారు. రైతులు వ్యవసాయ భూములకు వెళ్లకుండా అధికారులు ట్రెంచ్ వేశారని, దీని వలన రైతులకు వెళ్ళడానికి సరి అయిన బాట లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందని, స్థానిక నాయకులు గాని అధికారులు గాని ఎమ్మెల్యే %శ్రీ% పట్టించుకోకపోవడం బాధాకరమైని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూరు ఎత్తిపోతల పథకం కోసం ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి భూమి పూజ చేసినప్పటికీ మరి ఇప్పుడున్న ఎమ్మెల్యే వివేక్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు అసూయా ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి చెన్నూర్ నియోజకవర్గం ప్రజలకు సాగు త్రాగు నీరు అందించాలని రాజ్ కుమార్ ఎమ్మెల్యే వివేక్ కు విజ్ఞప్తి చేశారు.



# క్రీడల వలన శారీరక దారుఢ్యం పెరుగుతుంది: ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

### మామిడిపల్లిలో ఎంపిల్ - 9 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్,ఏప్రిల్ 10(ప్రభాత ఉదయం):క్రీడల వలన శారీరక దారుఢ్యం పెరుగుతుందని, శారీరక ధారుడ్డం పెరగడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, మానసిక ప్రశాంతత వలన క్రీడల్లో నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు అవకాశం లభిస్తుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామం లోఎంపిల్ -9 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. క్రికెట్ టోర్నమెంటులో క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ఎమ్మెల్సీ నాగరికత నవీన్ రెడ్డి కొద్దిసేపు వారితో క్రికెట్ ఆట ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన క్రీడాకారుని లోపల దాగి ఉన్న సహజ నైపుణ్యాలు బయటికి వెలువడుతాయని, అంతర్గత నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలనేదే తన ఉద్దేశం అని, క్రీడాకారులు పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ లు సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి, సోఫియా షఫీ, వార్డ్ మెంబెర్స్, రఘుపతి రెడ్డి, వెంకటేష్ రెడ్డి, అబ్బాస్, ప్రభు, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మొయి-ఎనోదిన్, ఆశ్రప్, పురుషోత్తం రెడ్డి, వినోద్, అన్వార్ రాంరెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాంచెంద్రయ్య, క్రిష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధు, చంద్రశేఖర్ రెడ్డి, రాజు, మనోహర్, నిర్వాహకులు చిట్టీ, చందు, మజీద్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608